# ప్రత్యక్ష దైవాలు

-కాకాని కమల

అసలే వానాకాలం.

దానికితోడు కుంభవృష్టి. నదులన్నీ గండిపడి పొంగి పొర్లుతూ గ్రామాలని ముంచేస్తున్నాయి. చాలామంది బీదాబిక్కీ వరదల్లో కొట్టుకుపోతున్నారు. వందలాది గ్రామాలు నీటిముంపులో మునిగిపోయాయి. నదులు గట్లు తెగి ప్రవహిస్తున్నాయి.

లోతట్టు ప్రాంతాలు మొత్తం నీటిమయం అయ్యాయి.

గ్రామాలకి గ్రామాలు జల సమాధులు అయ్యాయి.

అలవాటుగా ఉదయానే లేచి వేడి వేడి కాఫీ త్రాగుతూ అప్పుడే వచ్చిన న్యూస్ పేపర్ ఆదుర్దాగా చూస్తున్నాడు భాస్కర్.

మొదటి పేజీలోనే ఎర్రగా పెద్దగా ఉన్న అక్షరాలు అతడిని కదిలించివేశాయి.

"పూర్తిగా నీటిలో మునిగి జల సమాధి అయిన నాగమద్దిపల్లె. ఊరంతా నీటిలో మునిగిపోయింది. గుడిసెలన్నీ కొట్టుకుపోయాయి. ఆ గ్రామంలోని సగంమందికి పైగా జనం జలసమాధి అయ్యారు. నాగమ్మ చెరువు గండిపడి గ్రామాన్ని ముంచెత్తిన వైనం. నీరు తగ్గితేగాని శవాల వెలికితీత సాధ్యం కాదంటున్న అధికారులు. గ్రామం అంతా ఒండ్రు మట్టి పొలాలు కావడంతో శవాలు తేలడం లేదు"

పేపర్లో వార్త చదివిన భాస్కర్ 'అమ్మా నాన్న' అంటూ వెర్రికేక పెట్టాడు. అప్రయత్నంగా అతని నోటివెంట అమ్మ నాన్న అన్న పిలుపు.

దాదాపు పదేళ్ళయింది గ్రామం వదిలి. అసలు గ్రామమే ఏమిటి? దేశమే వదిలాడు. ఈ పదేళ్ళల్లో తల్లితండ్రిని చూడలేదు. వాళ్ళ గురించి ఆలోచించలేదంటే బాగుంటుందేమో!.

ఈ బొంబాయి వచ్చి ఇరవైరోజులు దాటుతోంది. వచ్చినప్పట్నించి తల్లిదండ్రి గుర్తుకొస్తున్నారు. కానీ ఊపిరి తియ్యడానికి వీలులేనన్ని పనులున్నాయి. ఆ పనులన్నీ అయిపోగానే స్వగ్రామం వెళదాం అనుకుంటున్నప్పుడు తల్లిని తండ్రిని తన దగ్గరే అట్టిపెట్టుకుందాం అని కూడా అనుకుంటున్నాడు. కానీ అంతలోనే ఈ వరద భీభత్సం కోస్తాలో ఉధృతంగా ఉందన్న వార్తలు. ఈ వానలు, వరదలు తగ్గుముఖం పట్టే సమయానికి తనకి పని ఒత్తిడి తగ్గి తీరిక దొరుకుతుంది. అంతలోనే తన గ్రామం కొట్టుకుపోయిందన్న వార్తలు. జల సమాధి అయిన నాగావళి గ్రామం. ఊళ్ళో సగం పైగా జనం జలసమాధి అన్న వార్త అతడి తలపై పిడుగుపాటు అయింది.

గ్రామం మొత్తం మునిగిపోయిందన్న వార్త అతన్ని విచలితుణ్ణి చేసింది. నీట మునిగిన నాగమద్దిపల్లె ఫోటో పేపర్లో వేశారు.

చెరువులో తామరమొగ్గల్లా వరదనీటిపై గుడిసెల పై కప్పులు అక్కడక్కడ తేలుతూ కనిపిస్తున్నాయి. గ్రామం అంతా నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. పేపర్లో తమ గ్రామం ఛాయా చిత్రం చూసిన భాస్కర్ కళ్లనుంచి ధారగా కన్నీరు కారసాగింది.

'అమ్మా-నాన్న' అన్న పదాలు అతని పెదాల మీద తపనగా కదలసాగాయి.

'నేను గ్రామం వదిలి పదేళ్ళు అయింది కదూ' అనుకున్నాడు. బాధగా కళ్ళు మూసుకున్నాడు భాస్కర్.

ఆరోజు..

పదేళ్ల క్రితం...

భాస్కర్ ఇల్లు వదిలిన ఆ రోజు. సంఘటన కళ్ళముందు కదిలింది.

***

గతం తాలూకు జ్ఞాపకాలు అవి తీపైనా, చేదైనా ఎవరు మాత్రం ఎలా మర్చిపోగలరు?

అప్పుడు భాస్కర్ వయసు పదమూడు సంవత్సరాలు. పక్క గ్రామంలో ఉన్న స్కూలుకి వెళ్లేవాడు. ఆ గ్రామం నుంచి కొంతమంది పిల్లలు అడ్డదారిన పొలం గట్ల మీంచి నడుస్తూ పొరుగూరు వెళ్ళి చదువుకునేవారు.

"ఏరా బాబిగా తిన్నగా రోజూ స్కూలుకి వెళ్లడం లేదు. మీ పంతులయ్య కనిపించి చెప్పారు. స్కూల్‌కి వెళ్లక ఎక్కడ తిరుగుతున్నట్లు?" పొలం నుంచి వచ్చిన గట్టయ్య కళ్ళల్లోంచి నిప్పులు రాలుస్తూ హూంకరించాడు.

అప్పుడే తిని మంచం మీద పడుకున్న భాస్కర్ తండ్రిని నిర్లక్ష్యంగా చూశాడు.

గట్టయ్య చూరిలోంచి బరిక తీసి ఒక్కసారి గాల్లో ఆడించి కొడుకు కాళ్ళమీద ఒక్క దెబ్బ వేశాడు.

"అమ్మా" అన్న కేక భాస్కర్ నోట్లోంచి పూర్తిగా బయటికి రాకముందే ఇంకో దెబ్బ అతడి ఒంటిమీద పడింది.

కొడుకు అరుపులకి గొడ్లపాకలో కుడితి కలుపుతున్న సత్తెమ్మ లబలబలాడుతూ ఇంట్లోకి వచ్చింది. బరికతో కొడుకుని బాదుతున్న మగణ్ణి చూసి శివంగిలా విరుచుకుపడుతూ గట్టయ్య చేతిలోంచి బరికె లాక్కుంది.

"ఏందయ్యా ఆ బాదుడు. కొట్టి అడగాలా? మామూలుగా అడగవచ్చుగా. ఎద్దుతో సేద్యం చేసి చేసి మడిసికి జంతువుకి తేడా తెలియకుండా పోయింది" అంటూ మగణ్ణి దూరంగా నెట్టి కొడుకుకి కాపుగా కూర్చుంది.

"ఏరా బాబి. నువ్వు బడికి పోవడం లేదంటగా. మీ పంతులుగారు మీ అయ్యకి కనిపించాడంట తాలుకా ఆఫీసు కాడ. నువ్వు అస్సలు బడికి రావడం లేదని చెప్పాడంటగా, తోపుల్లో పోరగాళ్ళతో చేరి గోటీలు బిళ్లంగోడు ఆడుతున్నావంటగా? ఏంటిరా ఇది?" సత్తెమ్మ వలవల కన్నీళ్ళు కారుస్తూ కొడుకు గెడ్డం పట్టుకుంది.

"...."

"మా బతుకులు మట్టి పిసుగుడులోనే తెల్లారిపోతున్నాయి. పేడతొక్కి పిడకలు తట్టడంతోనే గడిచిపోతున్నాయి. ఒక్క కొడుకువి. వంశం ఉద్ధరిస్తావని సదివి ఉద్యోగస్తుడివి అవుతావని గంపెడంత ఆశతో నీకు సైకిల్ కొనిచ్చాడు. రోజు నీవు భోజనం క్యారేజీ పట్టుకుని సైకిలెక్కి పుత్తకాల సంచి పట్టుకుని బడికిపోతుంటే చూసుకుని మురిసిపోతున్నాం. గంపెడంత ఆశతో నిన్ను బడికి పంపుతున్నా. ఊరికనే కాదు. నువ్వు బడికిపోకుండా ఎక్కడికి పోతున్నావురా? ఎందుకురా అబ్బీ మమ్మల్ని ఇట్టా ఏడిపిత్తున్నావ్?" సత్తెమ్మ పైట చెంగుతో కళ్ళు తుడుచుకుంది. ముద్దుల కొడుకు

ఒంటిమీద పడ్డ చింత బరికె వాతల్ని చూస్తూ ఆ తల్లి మనసు తల్లడిల్లిపోయింది.

"ఏందయ్యా గొడ్డు అనుకుని బాదావా ఇట్టా?" అంది మగడిని చూస్తూ.

"అదిగో. నువ్వు ఆడ్ని అట్టా ముద్దు చెయ్యబట్టే ఆడు ఇంత పెళుసుగా తయారయ్యాడు. పట్నంలో పెద్దబళ్ళో డబ్బు కట్టి, సైకిల్ కొనిచ్చి వెన్నపూస వేసి క్యారేజీ కట్టి బడికి పంపుతుంటే ఆడికి బాధ అంటే ఏంటో తెలియకుండా అయింది" అంటూ దూరంగా నేలమీద పడి ఉన్న బరికె తీసుకుని మళ్లీ కొడుకుని ఓ దెబ్బ వేశాడు. జుత్తు పట్టుకుని ముందుకి వెనక్కి గుంజాడు.

భాస్కర్ రోషంగా తల ఎగరేశాడు.

తండ్రిని బలంగా విదిలించుకుంటూ తోసేశాడు. ఊహించని ఆ తోపుకి గట్టయ్య దూరంగా దబ్బున గోడకి కొట్టుకుని కిందపడ్డాడు.

ఆ గోడకి కొట్టుకోవడంతో తలకి చాలా బలంగా దెబ్బతగిలి జలజల ముఖం అంతా నెత్తుటి ధారలు కట్టింది. రెండు అరచేతుల్తో గట్టిగా తలపట్టుకుని "అమ్మో చచ్చాన్రా దేవుడా" అని అరచి గట్టయ్య నేలకూలిపోయాడు.

రక్తం వరదలై పారింది. స్పృహ తప్పింది.


దాంతో సత్తెమ్మ ఏడుస్తూ కిందపడ్డ భర్తని పట్టుకుంది.


"ఓరి పాపిష్టి వెధవా. కన్నతండ్రిని కొడతావేంట్రా. ఎవరి కోసంరా రెక్కలుముక్కలు చేసుకుంటున్నది. ఎద్దులతో సమంగా పొలం పనులు చేస్తున్నది. బాగుపడరా అని మంచిమాట చెప్తే నీకు కానివాళ్లం అయిపోయామంట్రా.." అంటూ గొల్లుమంది.

ఆ గోలకి ఇరుగుపొరుగు పరుగున గుడిసెలోకి వచ్చారు.

ఆ భయంతో భాస్కర్ ఇంట్లోంచి బయటికి పారిపోయాడు.

తల పగిలి రక్తం మడుగులో నేలమీద పడి ఉన్న తండ్రి ఛస్తాడో, బతుకుతాడో తెలియదు.





## మనసులో మాట

ఇదేం పాటకాదు ఇషా డియోల్ గురించి అంతా అనుకుంటున్నమాట. 'చురలియా హై తుమ్నే' చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉన్న ఇషాని ఈ సంగతి అడిగితే ఏ సమాధానం చెప్పడం లేదు. అయితే మనం కోరుకునే సమాధానం మాత్రం ఈ చిత్ర కథానాయకుడు జాయెద్‌ఖాన్ నుంచి వచ్చింది. ఇంతకీ అసలు సంగతేంటంటే వీరిద్దరి మధ్య ఏదో బంధం ఉందని భావిస్తున్న పాత్రికేయులకి జాయెద్ షాక్ ఇచ్చాడు. ఈ ఏడాది ఇషా నాకు రాఖీ కట్టనుందంటున్నాడు.

కాని భయం.

ఇల్లు వదిలి పారిపోయి సైకిల్ మీద పట్నం వచ్చాడు.

తెలిసి తెలియని వయసు. మంచి ఏదో చెడు ఏదో తెలియని పరిజ్ఞానం. చేతిలో చిల్లిగవ్వలేదు. ఒక షావుకార్ని పని అడిగాడు.

"నీకు సైకిల్ ఉంది కనుక పనిస్తాను" అని పని ఇచ్చాడు.

భాస్కర్‌కి మొదట్నించి చదువు అంటే ఆసక్తి లేదు. దాంతో పొట్టనిండా తినడానికైనా పనిచెయ్యక తప్పలేదు.

షావుకారు గుమ్మంలోనే పడి ఉండేవాడు.

ఒకరోజు షావుకారు అడిగాడు. "నేను దుబాయ్ వెళుతున్నాను. అక్కడ షాపు పెడుతున్నా. నా చేతికింద పనిచెయ్యాలి. వస్తావా?" అని అడిగాడు.

"వస్తాను" అన్నాడు.

"పదేళ్లదాకా తిరిగి ఇండియాకి రావడం కుదరదు. మరి ఇక్కడ నీవాళ్ళు ఎవరన్నా ఉన్నారా?" అన్నాడు.


"నాకెవరూ లేరు" అన్నాడు.

ఆ విధంగా ఆయనతో కలిసి దుబాయ్ వెళ్ళాడు. అక్కడ యజమానితో కలిసి బిజినెస్ చేశాడు. ఆయనకి అసిస్టెంట్‌గా ఉంటూనే ఎన్నో మెళకువలు నేర్చుకున్నాడు. నెలనెలా తనకి రావాల్సిన జీతం జాగ్రత్త చేసుకున్నాడు.

పది సంవత్సరాల తరువాత యజమానితో కలిసి బొంబాయి వచ్చాడు.

"ఇంక నాకు దుబాయ్ వెళ్ళాలనిలేదు. నా పెళ్ళాం పిల్లల్తో ఇక్కడే ఉండిపోతాను. నా వ్యాపారం నువ్వు చూసుకో" అన్నాడు యజమాని.

బోలెడంత గడించాడు. మళ్లీ వ్యాపారనిమిత్తం దుబాయ్ వెళ్లబోతున్నాడు. భాస్కర్‌కి తల్లిదండ్రి జ్ఞాపకం వచ్చారు. వాళ్లని చూసి వెళ్ళాలనుకున్నాడు. ఇకనుంచి తల్లిని తండ్రిని తన దగ్గరే ఉంచుకోవాలి అనుకున్నాడు. మళ్ళీ దుబాయ్ వెళ్ళాలా లేక ఇక్కడే ఉండి వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలా అన్న విషయం ఇంకా నిర్ణయించుకోలేదు. పెళ్లి చేసుకుని తల్లి దండ్రులతో వుండాలి. వాళ్లని సుఖపెట్టాలి అని ఉంది. తను యోగ్యుడైతే




చూడాలని వాళ్ళు కోరుకున్నారు. దొరబాబులా కార్లో తిరిగే తనని చూసి వాళ్లు ఆనందపడతారు. గ్రామం వెళ్ళాలనుకున్నాడు. తండ్రి బ్రతికాడో లేడో అతనికి సంశయమే. గ్రామం వెళితే అన్ని విషయాలు తెలుస్తాయి అనుకున్నాడు.

అంతలో తుఫాను... ముంపు వచ్చింది. తన గ్రామం నీటిలో మునిగిపోయిందన్న వార్త భాస్కర్‌కి అశనిపాతమే అయింది.

భాస్కర్ హృదయం చలించిపోయింది.

వెంటనే పిఎని పిలిచి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేయించుకుని పట్నం దాకా వచ్చాడు. అక్కడ్నించి టాక్సీ మాట్లాడుకుని నాగమద్ది గ్రామం బయలుదేరాడు.

రోడ్లన్నీ ఎక్కడికక్కడ తెగి దారులన్నీ మూసుకుపోయాయి. అసలు రోడ్డు ఏదో చెరువు ఏదో తెలియడంలేదు.

అప్పుడప్పుడు నీరు తగ్గుతోంది.

వాన తగ్గుముఖం పట్టింది.

స్వచ్ఛందసంస్థలు ప్రభుత్వం నీటమునిగిన గ్రామలను ఉద్ధరించడానికి నడుం కట్టాయి.

గజఈతగాళ్ళు రంగంలోకి దిగారు.

బురదలో దిగబడిపోయిన శవాల వెలికితీత మొదలయ్యింది.

అతికష్టంతో ఒక రోజంతా ప్రయాణించి నాగమద్ది గ్రామం చేరుకున్నాడు.

బురదలో కూరుకుపోయిన శవాలని తీసి ఒడ్డున పడేస్తున్నారు.

నాగమద్ది గ్రామం అంతా నీరే. అక్కడక్కడ మట్టిపర్రెలు. గుడిసెలన్నీ నేలమట్టం అయ్యాయి. తన ఇల్లు ఎక్కడో, వీధి ఏదో గుర్తించలేకపోయాడు.

గ్రామం వదిలి పదేళ్ళు అయింది మరి. మేట లేసిన మట్టిదిబ్బల మీద బురదలోంచి వెలికి తీసిన శవాలని వరుసగా పడుకోబెడుతున్నారు.

శవాలు నీటిలో ఉబ్బిపోయాయి. శవాల నోళ్ళు తెరుచుకున్నాయి. ఆ నోరంతా, ముఖం అంతా బురదే. శవాలని గుర్తించడానికి బురదని నీళ్లతో కడుగుతున్నారు.

భాస్కర్ కంటి వెంట ఆగకుండా నీళ్ళు ధారలుగా జారిపోతున్నాయి.

"ఆ భూమయ్యని ఇటు పిలవండ్రి. శవాలని గుర్తుపడతాడు" అని ఎవరో కేకేస్తున్నారు.

భూమయ్య నాగమద్ది గ్రామ పెద్ద. ఊర్లో పెద్ద కూడా ఆయనే. అరవై ఏళ్ళ మనిషి వరదలు వచ్చినప్పుడు మిద్దెక్కి కూర్చున్నాడు. మరికొందరు కూడా మిద్దెలు, చెట్లు ఎక్కి కూర్చుని ప్రాణాలు కాపాడుకున్నారు. వాళ్లందర్నీ శవాల గుర్తింపు కోసం కేకేస్తున్నారు.

భాస్కర్ కూడా వరుసగా పడుకోబెట్టిన శవా

లని తేరిపార చూస్తున్నాడు. మరో ప్రక్కనుంచి భూమయ్య శవాలని చూస్తూ పేర్లు చెబుతున్నాడు.

'ఆ పేర్లలో తన తల్లిదండ్రుల పేర్లు ఉండకూడదు?'' అనుకుంటూ భాస్కర్ దేవుళ్లని పేరుపేరునా ప్రార్థించుకుంటున్నాడు.

భూమయ్య శవాలని తిరగేసి బోర్లేసి శుభ్రం అయిన తేటనీళ్ళు శవాల ముఖంపై పోసి మనుషుల్ని గుర్తించి పేర్లు చెబుతున్నాడు.

చెవులు రిక్కించి ప్రాణం బిగబట్టి ఆ పేర్లు వింటున్నాడు భాస్కర్.

భూమయ్య చెబుతున్న పేర్లతో లిస్టు తయారవుతోంది.

ఆ లిస్ట్‌లో తన తల్లిదండ్రుల పేర్లు లేనందుకు భాస్కర్‌కి ఆనందం పొంగుతోంది. కూలిన ఇళ్ళ కింద శవాలు తీశారు. కుక్కలు వాసనలు పడుతున్నాయి.

భాస్కర్ శవాల ముఖాలతో పాటు బ్రతికున్న వాళ్ళ ముఖాలు తేరిపార చూస్తున్నాడు. ఆ తల్లిదండ్రుల కోసం ఆరాటపడుతున్నాడు. పదేళ్లు గడిచిపోయింది. విదేశాలకు వెళ్ళి తను బాగా మారిపోయాడు. బాగా తెల్లగా లావుగా ఎత్తుగా అయ్యాడు. తల్లిదండ్రి తనని గుర్తుపట్టలేరు గానీ వాళ్ళని తను గుర్తుపట్టగలడు. అదీ ఒకందుకు మంచిదే. ఊరివాళ్ళు తనని గుర్తుపడితే నిందిస్తారు.

శవాల వెలికితీత అయింది. ఏ శవం తన తల్లి తండ్రులది కానందుకు భాస్కర్ ఆనందపడ్డాడు.

గ్రామ పెద్ద దగ్గరికి వెళ్ళి అడిగాడు.

"ఈ గ్రామంలో గట్టయ్య, సత్తెమ్మ అని రైతు దంపతులుండాలి వాళ్ళు..."

కళ్ళు చికిలించి తేరిపార చూశాడు భూమయ్య. అరచేతులు డొప్పల్లా చేసి కళ్లమీద పెట్టుకుని "తమరెవరు? ఆళ్లకి ఏం గావాల?" అన్నాడు ఎర్రగా దొరబిడ్డలా ఉన్న భాస్కర్‌ని చూస్తూ.

భాస్కర్ నాలుక తడబడింది. నిజం చెప్పడానికి తటపటాయించాడు.

"దూరపు చుట్టరికం ఉంది" అన్నాడు.

"తవరు సర్కార్ తరపున వచ్చారా?" అన్నాడు.

"అవును" అన్నాడు భాస్కర్.

"అట్టనా. ఆళ్ళు లేరు" అన్నాడు.

"లేరా...? అయితే ఏమయ్యారు?"

"ఆళ్ళు గ్రామం ఒదిలి పెట్టి చానా ఏళ్ళు అయింది. గట్టయ్య తలకి పెద్ద దెబ్బ తగిలింది. వైద్యం కోసం పట్నం తీసికెళ్లారు. ఆపరేషన్‌కి శానా డబ్బు అవసరమైంది. ఇల్లు పొలం అమ్మేసి పట్నం పోయారు. వైద్యం అయ్యాక తిరిగి గ్రామం రాలేదు. ఇక్కడ పొలం, ఇల్లు లేదు. ఏం చెయ్యాలని పట్నంలోనే పన్లోకి వెళ్ళి బ్రతుకుతెరువు చూసుకున్నారు. ఆ తర్వాత ఏమయ్యారో తెలీదు. ఒకటి రెండు సార్లు గ్రామం వచ్చారు. వాళ్ళ అబ్బాయి పారిపోయాడు. తిరిగి వస్తే గనక పట్నంలో పనిచేస్తున్నాం అని సెప్పమని చెప్పారు" అన్నాడు.

భాస్కర్ హృదయం ఝల్లుమంది.

"అంటే...అంటే తన తల్లితండ్రి బ్రతికి" వెర్రి ఆనందంతో అతడి హృదయం చిందులు తొక్కింది.

"అలాగా ఇంకేం వివరాలు తెలియవా? పని అంటే కూలిపనా...?"

"గట్టయ్య పనికి పోలేదు. కొన్నాళ్ళు ఇంట్లోనే ఉండాలి అన్నారంట. ఆడి పెళ్ళాం సత్తెమ్మ మాత్రం గట్టయ్యకి వైద్యం చేసిన పెద్దాసుపత్రిలోనే పనికి కుదిరిందని తెలిసింది. స్వీపర్ పనంట. గట్టయ్యకి తల దెబ్బలు తగ్గాక ఆడికి పని దొరికిందని చేస్తున్నాడని మా ఊరివాళ్ళే అన్నారు. ఆ తర్వాత ఏ సంగతి తెలియదు. పది సంవత్సరాలు గడిచిపాయె..." అన్నాడు భూమయ్య.

అంతలో ఎవరో పిలుస్తున్నారంటూ వెళ్ళిపోయాడు.

భాస్కర్‌కి వెర్రి ఆనందంగా ఉంది. తల్లీతండ్రి పట్నంలో ఉన్నారు. తండ్రికి తన దుష్టచర్య వల్ల ప్రాణ గండం తప్పింది అనుకుంటూ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. దూరంగా ఆపిన టాక్సీ దగ్గరకి వేగంగా నడవసాగాడు. తెల్లని డ్రెస్ మీద బురద చిందుతోంది. కాని మల్లెపూల మీద నడుస్తున్నట్లుంది అతని మనసు. పట్నం అంతా గాలించి అయినా తన తల్లితండ్రిని వెదికి పట్టుకోగలనన్న ధీమా... టాక్సీలో కూర్చుని పోనివ్వమన్నాడు. టాక్సీ కదులుతూ ఉంది.

'అమ్మని, నాన్ననీ నేను సుఖపెడతాను. వాళ్ళు నన్ను చూసి గర్వపడేలా సంతోషపెడతాను'

భాస్కర్ కళ్ళ వెంబడి నీళ్ళు కారుతున్నాయి. కానీ అతని హృదయం మాత్రం పరవశంగా వుంది.

'హె...హె' అంటూ ఎద్దుల్ని అదిలిస్తూ అరక దున్నుతున్న తండ్రి వెనకాల నడుస్తూ విత్తనాలు జల్లే తల్లి కళ్ళ ముందు కదులుతున్నారు భాస్కర్‌కి.

★

## టైమ్

"మీ ఇంట్లో ఎంత వెదికినా గడియారం కనిపించలేదు. మీకు టైమెలా తెలుస్తుందిరా?'' ఆశ్చర్యంగా అడిగాడు రాము.

"వచ్చే సీరియల్‌నిబట్టి మా ఆవిడ టైమెంతో చెప్పేస్తుంది. ఇక గడియారం ఎందుకు డబ్బులు దండగ'' నవ్వుతూ చెప్పాడు సోము.

## షాపింగ్

"ఎప్పుడైనా మీ ఆయనమీద కోపమొస్తే ఏం చేస్తావ్?'' అడిగింది సుమతి.

"ఏముందీ... షాపింగ్‌కి వెళ్తానంతే'' తాపీగా చెప్పింది హరిత.

## సినిమా

"మీరెప్పుడూ సెకెండ్‌షో సినిమాలకే వెళ్తారేం?'' ఆశ్చర్యంగా అడిగింది రత్నం.

"అప్పుటు టీవీ సీరియల్స్ ఏవీ రావు కదా. అందుకని'' చెప్పింది కాంతం.

**-కె.చంద్రకళ** (చెన్నై)

## డిజైన్

"ఈ షర్టు ఎక్కడ కొన్నావు బ్రదర్?'' అడిగాడు వెంకట్రావు.

"మెయిన్ రోడ్డులో బట్టల షాపులో'' చెప్పాడు మోహనరావు.

"డిజైన్ చాలా బాగుంది బ్రదర్'' అన్నాడు వెంకట్రావు.

"డిజైన్ కాదూ గాడిదగుడ్డూ కాదు. మా చంటాడు టీ ఒలకబోసాడు'' అన్నాడు మోహనరావు.

**-తంగేటి రామారావు** (దుగ్గుదుర్రు)

